# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

## తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**08 -10-2026 నుండి 14-10-2026**

**గత మూడు రోజులుగా వాతావరణం**

గత మూడు రోజులుగా తెలంగాణలో సాధారణంగా ఎండతో కూడిన వాతావరణం కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు సుమారు 32.5 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ఠ ఉష్ణోగ్రతలు 21.5 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యాయి.

**రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచన**

రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలో సాధారణంగా ఎండతో కూడిన వాతావరణం కొనసాగుతుంది. అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన రోజుల్లో వర్షపాతం తక్కువగా ఉండి, పాక్షికంగా మేఘావృతం నుంచి ఎండతో కూడిన వాతావరణం కొనసాగుతుంది.

**సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత: 33.2°C**

**సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత: 22.08°C**

**మొదటి రోజు (08/10/2026 08:30 గంటల నుండి 09/10/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**రెండవ రోజు (09/10/2026 08:30 గంటల నుండి 10/10/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**మూడవ రోజు (10/10/2026 08:30 గంటల నుండి 11/10/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**నాలుగవ రోజు (11/10/2026 08:30 గంటల నుండి 12/10/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**ఐదవ రోజు (12/10/2026 08:30 గంటల నుండి 13/10/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

కూరగాయలు

- రాబోయే ఐదు రోజులలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, అధిక ఉష్ణోగ్రతలకు సున్నితమైన పంటల్లో ఆకులపై నేరుగా పడే ఎండ తీవ్రతను తగ్గించేందుకు తాత్కాలిక నీడ వలలను ఉపయోగించాలి. నారు మొక్కలు మరియు లేత పంటలకు ప్రత్యేక రక్షణ కల్పించడం ద్వారా వేడి ఒత్తిడి వల్ల కలిగే నష్టాన్ని తగ్గించవచ్చు.
- రాబోయే వాతావరణ పరిస్థితులు తెల్లదోమ, తామరపురుగులు వంటి రసం పీల్చే పురుగుల వ్యాప్తికి అనుకూలంగా ఉంటాయి. వీటి నివారణకు పంటలో నీలం మరియు పసుపు రంగు జిగురు పటాలను ఏర్పాటు చేసి, క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి. ఉధృతి ఆర్థిక నష్ట స్థాయిని మించినట్లయితే, ఇమిడాక్లోప్రిడ్ 17.8 ఎస్.ఎల్.ను 0.5 మి.లీ./లీ. చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి.
- మిరప
  - పొడి వాతావరణం తర్వాత తక్కువ వర్షపాతం లేదా స్వల్ప జల్లులు కురిసే అవకాశం ఉన్నందున, డ్రిప్ (బిందు) సేద్యం ద్వారా తగినంత తేమను అందిస్తూ, పొలాన్ని కలుపు మొక్కలు లేకుండా ఉంచడం ద్వారా మంచి గాలి ప్రసరణ ఉండేలా చూడాలి.
  - మిరపలో డైబ్యాక్ తెగులు నివారణకు, తెగులు సోకిన భాగానికి దిగువన కత్తిరించి, వాటిని తొలగించి నాశనం చేయాలి. అనంతరం కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 2.5–3 గ్రా./లీటరు నీటికి లేదా మాంకోజెబ్ @ 2–2.5 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

పండ్లు

- మామిడి
  - చెట్టు బెరడులో ఉన్న తేనె మంచు పురుగులను నివారించడం కొరకు ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
  - పూత వచ్చే వరకు మామిడి తోటకు నీరు పెట్టడం ఆపివేయాలి.
- జామ
  - టీ దోమ మరియు గజ్జి తెగులు యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండు పుల్లలను సేకరించి నాశనం చేయాలి. అనంతరం లాంబ్డా-సైహాలోథ్రిన్ @ 0.5–1.0 మి.లీ./లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్) @ 2 గ్రా./లీ. చొప్పున పిచికారీ చేయాలి.
  - జామ తోటలో పండు ఈగను పర్యవేక్షించడానికి, ఎకరాకు 8–10 చొప్పున మిథైల్ యూజినాల్ లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయాలి.
- నిమ్మ మరియు బత్తాయి - నిమ్మ మరియు బత్తాయి తోటల్లో ఆకు ముడత సోకకుండా, ముందుజాగ్రత్తగా ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

తోట పంటలు, సుగంధ ద్రవ్య మరియు ఔషధ మొక్కలు

- పసుపు
    - వర్షాభావ పరిస్థితి వారం మొత్తం కొనసాగుతున్నందున అవసరమైన మేరకు నీటిపారుదల అందించాలి. తేలికపాటి నేలలైతే 3 నుండి 5 సార్లు, బరువైన నేలలైతే 2 నుండి 3 నీటి తడులు ఇవ్వాలి.
    - పసుపులో కాండం తొలుచు పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.5 మి.లీ./లీటరు లేదా ఫ్లుబెండమైడ్ 0.3 మి.లీ./లీటరు నీటికి కలిపి ఆకుల మీద పిచికారీ చేసుకోవాలి.

- అల్లం - అల్లంలో ఆకుముడత పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.5 మి.లీ./లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారీ చేసుకోవాలి.

- ఆయిల్ పామ్
    - రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పొడి వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, ముదురు తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు 220–270 లీటర్ల నీరు, లేత తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు 110–140 లీటర్ల నీరు అందించాలి.
    - కొమ్ము పురుగు ఉనికిని పర్యవేక్షించడానికి ఎకరానికి 1 లింగాకర్షక బుట్టను ఏర్పాటు చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే, లాంబ్డా-సైహలోత్రిన్ @ 1 మి.లీ./లీ. నీటికి కలిపి, ప్రధానంగా మొవ్వు భాగంలో పిచికారీ చేయాలి.

పూలు

- **చామంతి మరియు బంతి -** తేమతో కూడిన వాతావరణం వల్ల బూడిద తెగులు, కాండం ఎండు తెగులు మరియు పూల ఎండు తెగులు కూడా పెరగవచ్చు. తెగులు నివారణకు అజోక్సీస్ట్రోబిన్‌ను లీటరుకు 1 గ్రా. లేదా వెట్టబుల్ సల్ఫర్‌ను లీటరుకు 2 గ్రా. చొప్పున పిచికారీ చేయండి.